కథ

# ఎఱుపురంగు అనురాగమునకు చిహ్నము బిడ్డా!

* శ్రీ కవికొండల వెంకటరావు గారు *

మదరాసు 'మెరీనా' ప్రపంచంలోని సముద్రతీరము లన్నింటిలోను ఉత్తమోత్తమమైనదని సర్వులు అంగీకరించిన విషయమే! మఱిన్ని వర్షము కురిసి వెలిసిన తక్షణం ఆ తీరమందలి ఇసుక మీద నగోస్తురా జనం, వారివారి అరికాళ్ల పాద రేఖలనండి "హైహీల్సు" దాకా విస్పష్టం కాగలవు. నాటిసాయంకాలం ఒకగంట ఝుంఝూమారుతానికి సముద్రం ఉఱ్ఱూఁతలూగి పోయింది. సముద్ర కెరటాల యొక్క నురువు తెల్లటి వింజామరల అల్లాటలా ఎగిరెగిరి పడేవి. దిక్కుండలాన్నే ఒక్కొక్క నల్లని మేఘం పైకినీటి నుండి ఆవిర్భవించినట్టు కనబడుతూ, వానకాళ్ల సమేతంగా నడచివచ్చినట్టు కనబడి అంతర్ధానం అయి పోయినాయి. మెఱపులు, ఉఱుములు మిక్కుటములై వెఱుగు వెఱపుకూడా గొల్పించాయి. ఒక్కపిట్టన్నా సముద్రపువొడ్డునలేదు. ఆలా ఘంటుఘంటున్నగ తీరం యదేచ్ఛగా ప్రకృతిక్షోభను మాఱు రూపం వహిస్తూ వుంటే, ఒక మోటారు కారు ఊరికేనే వెళ్తొత్తినట్టు ఈ చివరనుండి ఆ చివరదాకా, సెంట్ థోమ్ నుండి సెనేట్ హౌస్ దాకా, రెండు పర్యాయములు పరుగెత్తినదై మూడో పర్యాయము, వాన వెలవడంతోనే ఒక ప్రక్కనాగింది.

ఆ కారునుండి ఒక కామిని కళంక రహితంగా కానవచ్చే ఆ తీరంమీదకుదిగి తిన్నగా సముద్రపు టొడ్డుకు చేరుకుంది. కారు మఱలి పోయింది. దాని గమ్యస్థానం గాని బయలుదేఱిన స్థానంగాని వృగ్యము. కామిని రూపు రేఖలు అపురూపాలు! భాష విషయమై చెప్పాస్తే మనకింకా వినే యోగ్యతపట్టలేదు. కాని వేషంమాత్రం చూచే భాగ్యం కలిగింది! తెల్లటి అస్సలైన చలువచేసిన ఖద్దరు చీర కట్టింది. తత్తుల్యమైనదే ఒక రవెక తొడిగింది. మఱి మెళ్లోగాని, కాళ్లనుగాని, మొలనుగాని వస్తువులు లేవు. మడతసూదులు, మెఱపుసూదులు, రవలు, రాళ్లుఏమీలేవు. తల్లోపువ్వులన్నా లేవు. వనితకు ఎంతవఱకు ఆచ్ఛాదన అవసరమో అంతవరకు చీర నేధరించి, చీరమీద మాత్రం, ఎదుటొమ్మున ఒక నల్లని గుండ్రటి గుడ్డబిళ్లను తేసుకుట్టు అమరింపులా కుట్టుకొన్నదై నీలనీల సముద్రంకేసి వెళ్లిపోసాగింది.

మఱొకడు అక్కడవుండి చూడ్డమే కనుక తటస్థించి వుంటే, వెనకావేగమ్మున పరుగెత్తుకుని వెళ్లి "అంత సాహసము పనికిరాదు తల్లీ! నీ ఆత్మహత్యకు కారణమేమి?" అని ఆమెను వారించి యుండును, కాని అట్లనుటకుగాని అట్లు అడ్డుపడుటకుగాని మఱో మనిషి ఆ ప్రాంతమందు లేడు. ఆమెలో ఆత్మహత్యయే తాండవించు చున్నదో, ఆనందమే తాండవించుచున్నదో తెలియనంతటి పరవశత్వము ఆమె మోమును అలంకరించెను. అందుకు తోడు "మఱి వర్షము రాదు" అను సూచనగా ఎఱ్ఱని అస్తమయారుణ కాంతి, ఒక్క పడమటి దిక్కునే కాకుండా, నలువెంపులా ప్రసరించి ఆమె మోవిపైని ఆమె నఖాంకురములపైని క్రొత్త జిగిని వెల్లివిరియింపజొచ్చెను.

తీరపు కెరటం తన కాలికి సోకునంతలో ఆమె ఆగి, నురుగుమీఁది ఎఱ్ఱటి ప్రతిఫల రోచిస్సును కంటితో చూఱగొనుచు "అప్పుడే యిదంతా నెత్తురు మయమైనదే? కాదు సూర్యాస్తమానం!" అని ఆ వెనుక వైపున దీప్తిల్లు అసలు తేజస్సును నేర్వగలైను. ఆ తేజస్సునే భూమ్మీద ఒక పురుషుడు, కేవలం క్రిందకుదిగిన ఐరావతంలా, తెల్లని పొడుగులాగు, వదులాదుల్లి వేసికొని, అందుపై నొక తెల్లని గుజరాతీ టోపీ పెట్టుకొని, పెద్ద పెద్ద అంగలతో, వాహ్యాళిగా, ఆమె దెసకు వచ్చుచుండెను. అది అతడు నిత్యము అప్పటికి నెల రోజులనుండి ఆ పట్నమందు, గావించుచుండిన సాయంకాల శారీరక వ్యాయామం. ఇంగ్లీషులో "కాన్‌స్టిట్యూషనల్" అంటారు. ఇసక మీద ఆమె పాదరేఖలు అరసిన వాడు కూడాను! అయితే ఎవరో? ఎందునిమిత్తం అటు

వచ్చెనో ?— మఱి అరగంటలో ఎంతమంది ఆ పేరీనాకు రాసైయున్నారో ? నాటి సాయంకాలం ఆమెని శ్రీరాగా వచ్చు, తనది చుక్క కావచ్చు, ఇలా వినోదవంతంగా అంచనా వేసికొనుచు సముద్రమును దరసినాడు సముద్రమును దరియుటలో చానను గూడా దరిసినాడనే చెప్పవలసి వుంటుంది.

దాపరికమేల ? అతడే మును ముందు "నమస్తే !" అన్నాడు. ఆమె తిరిగి "నమస్తే" అని చెప్పుచు "నేనెవ ర్నో ఆనవాలుపట్టి నమస్తే అన్నారా తమరు ?" అని అడిగింది. "ఆనవాలు పట్టుటంటే మీ అభిప్రాయము నాకు బోధపడుట లేదు. మీరు 'మనుష్య స్త్రీ' అని పోల్చి "నమస్తే" అన్నాను తప్పులన్నీ క్షమించ గోరెదను" అని ఆతడు బదులాడెను. "స్త్రీలలో, మనుష్య స్త్రీలు దేవతా స్త్రీలు కూడవున్నారా ? నాకు తెలియదు" అంది ఆమె "మీ ఎదుఱొమ్మున ఆ కళంక చిహ్నములేనిచో మీరు నిజముగా దేవతా స్త్రీలే !" అన్నాడాతడు. "ఇంత తెగువగా మాట్లాడుటలో మీ అభిప్రాయమేమో నాకు బోధపడుట లేదు ఒంటిగా నున్నాననా ?" అని ఆమె యొకింతవిజృంభించెను. "అంత పెద్ద సముద్రుడు ఎదుటనుండ ఒంటరితనమే ? మఱచి పోయినారు నన్ను ? ఇదిగో నావిలాసము" అని ఆ పురుషుడు ఒక చిన్న ఎఱుకచీటి (విజిటింగు కార్డు) అందిచ్చెను

ఆమె దానిని అందిపుచ్చుకొనుచు అతి గంభీరవదనయై తిలకించుచు-తన రయిక జేబునుండి మఱొక విజిటింగుకార్డు నెప్పటిదో పైకితీసి అదీ ఇదీ దరి దరిని బెట్టి చక్క చూచి— "వారేనా మీరు ? పూర్తిగా మాఱిపోయినారు !" అంది. అంటూ "ఇప్పుడు నేను కళంకరహితనైనాను ఈ సముద్రుని సాక్షిగా కళంకరహితనైనాను" అని లేన నల్లని లేసు బిళ్లను చీరనుండి పుఱికి సముద్రములోనికి గిరాటు వేసెను పురుషుడు ఆమె భావమునుగాని ఆమె చేష్టనుగాని అర్థము చేసికోలేక ఆశ్చర్యము పొందసాగెను.

"నేటికీ ఎఱుక చాలు మనకు పునర్దర్శనము రేపు మీ యింట అపరాహ్ణము రెండు గంటలకు చేయగలదానను. ఇచ్చారుగా విలాసము !" అని ఆమె పెడమోము చూపెను. పురుషుడు మారుమాటాడలేక "జైహింద్" అని ఆమెనుండి సెలవు తీసికొనెను.

మరునాడు సరిగా అపరాహ్ణము 2 గంటలకు "బ్రిగడేర్ జెనరల్ సూరసేని" అని 'గుర్తుగల్ల' కల యింటి వద్ద కామిని తన కారు ఆపించెను. క్రితం సాయంత్రంగన్న పురుషుడే బ్రిగడేర్ జనరల్ సూరసేని కారునుండి తాను, తనతో నొక మూడేండ్ల బాలుణ్ణి శుద్ధఖాది వెండి తెలుపుగల పూర్తి ఖద్దరు చేతికుట్టు జుబ్బాలాగు వేసికొన్న చిన్నవాణ్ణి, కారునుండి దింపి, కారునుపంపివేసి, పిల్లవాణ్ణి, వానిచేవ్రేలి నొక దాన్ని తన చిటికినవ్రేలికి కొంకిగా తగల్చుకొన్నదై, లోపలకు వెళ్లెను

ముందటి వాకిటి వరండాలోనే చిన్న టేబిలు, నాలుగు పేము కుర్చీలుగల "సూరసేని" ఆమెను గురించి "వస్తానన్న వేళ అయింది" అని అనుకుంటూ వేచి యున్నాడు. ఆతడు పూరా మిలిటరీ డ్రెస్సులో నున్నాడు. టేబిల్ మీద ఒక తిరుగుడు గుళ్లుదూర్చిన రివాల్వరువుంది. ఆతని కళ్లు ఎఱ్ఱగా, తాగినవాని కళ్లలావున్నాయి.

కామిని అతణ్ణి చూస్తూ, అతి సంతోషంతో "అచ్చు మూడో ప్రపంచ యుద్ధమప్పటి తీవ్రరూపందాల్చినారే యీ పొద్దు !" అంది. "అవును నీకేం కావలె ?" అని ముక్తసరిగా అడిగాడు సూరసేని ఆమెను "నాకేమి అక్కఱ లేదు. ఈ బిడ్డడు మీ కొమరుడు అని తెలిసికోవలె తమరు. మూడేండ్ల క్రితం వాని తండ్రి యెవరు ? అని నర్సింగ్ హోమ్‌లో బాలెంతనైన నన్ను ప్రశ్నిస్తే తమ పేరుఇచ్చాను. క్షమించండి. నిన్న సాయకాలం తమకి గాథ అంతా చెప్పడానికి సముద్రుని ఘోష ముందు సావకాశం లేక పోయింది" అంది.

"అందుకే అయితే ఇప్పుడే రివాల్వరు గుళ్ల ఘోష ముందున్నా సావకాశంలేకుండా చేస్తూవున్నాను చూడు !" అని ఆకస్మికంగా రివాల్వరు ఆమె ఎదుఱొమ్మున, ఎక్కడ అయితే కళంక చిహ్నమును గత సాయంకాలం ఆమె తీసివేసనదో, అక్కడ సరిగా గురిపెట్టి కొట్టినాడు. రెండవ

తూరి బిడ్డ మీదకు గురిపెట్ట బోయినాడు. కామిని అతి శాంతంగా సూరసేనియొక్క రివాల్వరున్న హస్తమును తన వొకచేతితో వెనుకకు విరిచి పట్టి, తన రెండవ అర చేతితో గాయమును కప్పుకొనుచు, వరదగా వెలికివచ్చు నెత్తురు రంగును బిడ్డకు జూపుచు "బిడ్డా! ఎఱుపురంగు అనురాగమునకు చిహ్నము!" అని నేలకూలి మరణించెను.

ఆమె మరణముతో సూరసేనికి సరియైన జ్ఞానము పొడమెను. జరిగినవిషాదగాథను స్మరణకు తెచ్చుకొనెను. ఆమె కడచిన రెండవ ప్రపంచ యుద్ధ సమయమందు "వాక్సాయ" నాబడే "విమెన్సు ఆగ్జిలియరీ కోరు"లో చేరిన స్త్రీ అనియు, తాను అప్పట్లో మిత్రమండలి తరపున పేరుగాంచిన యోధు డనియు, వారిరువురునొకరాత్రి ఆ రోజుల్లోనృత్యము తీవ్రముగా సాగించి ప్రక్క విశ్రాంతి గదిలో పండుకొంటి రనియు సమస్తము పూసగ్రుచ్చినట్లు అతని మనస్సుకు సూది పోటులా తట్టెను అన్నిటికంటె చిత్రం! ఆమె నోటినుండి కడసారి వెలువడిన అహింసా వాక్యము "బిడ్డా! ఎఱుపురంగు అనురాగమునకు చిహ్నము" అని హత్యా ఫలితముగ ఎదురొమ్మునుండి పోడుచున్న నెత్తురును గురించి అన్న ఆమె శాంతివాక్యము అతని కన్నులలోని జీవ్వరింపును అణచి, "బారు"మని ఏడువ జేసెను.

కడనున్న మూడేండ్ల బిడ్డకదియెల్ల అర్థము కాని పరిణామము!

అయితే మరుక్షణమే సూరసేని స్వతంత్ర భారతసైనికోద్యోగిగా కాశ్మీర దేశమునకు పోవలసి యుండెను సముద్ర తీరమునుండి యింటికివచ్చిన క్రితం రాత్రియే అతనికి అట్టి ఉత్తరువు జారీఅయ్యెను ప్రయాణ సన్నాహుడై "కామిని వచ్చెదనన్నదే!" అని కని పెట్టుకున్న వాడేగాని, అతడా మదరాసులో ఆపూట, ఆగుటకు వేఱు కారణములేదు.

తత్క్షణము సూరసేని రెండవకంటి వానికేసంగతి తెలుపకుండ తన వాకిటి గుమ్మమునకు ఈవల తాళముపైచి, బిడ్డడును చనిపోయిన కామినియు లోపలనుండగనే, కాశ్మీర దేశరక్షణార్థము భారత పటాలమును కలియ బోయెను. పోయెనే కాని సూరసేని వృత్తాంతము మఱి తెలియ రాదయ్యెను.

"అర్ఫనేజి"లో తల్లి తండ్రులు లేనివాడై పెరుగుతూ భావిభారత పౌరుడు కానున్న ఆబిడ్డడు, ఒకప్పుడు తల్లిచర్యను బురస్కరించుకొని అహింసా వ్రతమును, ఒకప్పుడు తండ్రి చర్యను బురస్కరించుకొని హింసాకాండను జరుపుచు పెద్దవాడయ్యెను. స్త్రీజనాభ్యుదయ సంఘంవారు "కామిని"ని కళంకరహితగనే కాకుండా అనురాగ పూరితగా కూడా గుర్తించి స్వతంత్ర భారతదేశమందు కీర్తింపసాగిరి. సూరసేనినో—స్వతంత్రభారత దేశనాయకులెల్లరు అసామాన్య వీర స్వర్గమును అశోక చక్ర పతాకచ్ఛాయనే చూఱగొన్న వాడని కొనియాడిరి!

★